‘అడంగల్’ అన్నదాతల ఆశలు ఆవిరి

- ‘పట్టాదారు పాస్‌బుక్’ లేని కర్షకులను పక్కనబెట్టిన కాంగ్రెస్ సర్కారు
- కొత్తగూడెం సహకార సంఘంలో 720 మంది రైతులకు రుణమాఫీ నిల్
- ‘రైతులందరికీ రుణమాఫీ’ అని ఎన్నికల హామీల్లో చెప్పారంటున్న హలధారులు
- తోటి ‘పట్టా’ రైతుల సంబురాల వేళ కంట తడి పెట్టుకుంటున్న ‘పహాణీ’ కర్షకులు

చుంచుపల్లి, జూలై 18: అనుకున్నట్లే అయింది. కర్షకుల రుణమాఫీకి కొర్రీలమీద కొర్రీలు పెట్టిన కాంగ్రెస్ సర్కారు.. కొత్త గూడెం సహకార సంఘంలో కర్షకులకు కొత్త చిక్కును తెచ్చిపెట్టింది. ఇప్పటికే పట్టాబుక్కులు, రేషన్‌కార్డులు అంటూ ఎడా పెడా నిబంధనలు పెడుతూ వచ్చిన రేవంత్ సర్కారు.. రుణ మాఫీ రైతుల్లో వీలైనంతమందిని తొలగించేందుకు పూనుకుంది. పొద్దుపొద్దున్నే మొదలుపెట్టి సాయంత్రం పొద్దుపోయేదాకా పంట పాలాల్లోనే పైరును సాగుచేస్తున్న అనేకమంది రైతులను ‘పట్టాదారు పాస్ పుస్తకం లేదు’ అనే కారణంగా పక్కకు తొల గించింది. ‘పట్టాబుక్కు ఉన్నా.. పట్టాబుక్కు లేకున్నా.. అందరూ రైతులమే కదా? మేమందరం చేసేది వ్యవసాయమే కదా?’ అంటూ వారు నెత్తీనోరూ బాదుకున్నా కనీస కనికరం కూడా చూపించలేదు ఈ కాంగ్రెస్ సర్కారు. పట్టాబుక్కు లేని కారణంగా రుణమాఫీకి దూరమైన రైతుల సంఖ్య కొత్తగూడెం సొసైటీలోనే ఏకంగా 720 ఉందంటే.. ఇక మిగతా సొసైటీలు, బ్యాంకుల్లో ఇంకెంతపెద్ద సంఖ్యలో అవగతం చేసుకోవచ్చు. ప్రభుత్వ ప్రకటనలు, హామీలు, గొప్పలు చూసిన ఈ 720 మంది రైతులు.. తాము కూడా ఈ పంటరుణాల మాఫీలో రుణ విముక్తులమవుతాయని సంబురపడ్డారు. కానీ కొర్రీల కాంగ్రెస్ సర్కారు.. ఆ కర్షకుల ఆశలను అడియాశలు చేసింది.

3140 మందిలో 720 దూరం..

పట్టాదారు పాస్‌పుస్తకాలు లేని రైతులకు పహాణీల ఆధారంగానే అనేక సహకార సంఘాలు పంటల రుణాలను మంజూరు చేశాయి. రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు రైతులందరూ సంబురపడ్డారు. ‘రైతులందరికీ రుణమాఫీ అని ఎన్నికల్లో హామీ ఇచ్చారు కాబట్టి మా రుణాలు కూడా మాఫీ అవుతాయి’ అనుకుంటూ పట్టాబుక్కులేని రైతులు కూడా ఆనందపడ్డారు. కానీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం మాట మార్చింది. రుణమాఫీకి అర్హులనే ఎంపిక చేస్తామని చెబుతూ పట్టాబుక్కులు, రేషన్ కార్డులు వంటి కొర్రీలు పెడుతూ వచ్చింది. ఇప్పుడు ఏకంగా నిజం చేసి చూపించింది. అడంగల్ (పహాణీ) ద్వారా పంట రుణాలు తీసుకున్న అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లింది. కొత్త గూడెం సహకారం సంఘం బాధ్యులు తమ సొసైటీ పరిధిలో మొత్తం 3,140 మంది రైతులకు రూ.12.71 కోట్ల పంట రుణా లను మంజూరు చేశారు. వీరిలో 720 మంది రైతులకు పట్టా దారు పాస్‌బుక్కులు లేకపోవడంతో కేవలం పహాణీల మీదనే పంట రుణాలు ఇచ్చారు. అర్హులైన రైతుల వివరాలు పంపాలని ప్రభుత్వం కోరడంతో కొత్తగూడెం సొసైటీ బాధ్యులు మొత్తం 3,140 రైతుల పేర్లతో కూడిన జాబితాను పంపారు. కానీ గురు వారం ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ అర్హుల జాబితాలో 720 రైతుల పేర్లు లేవు. కేవలం పట్టాబుక్కు లేదన్న కారణం తోనే రుణమాఫీ అర్హుల జాబితాలోంచి ప్రభుత్వం వీరిని తొల గించింది. దీంతో తోటి రైతులందరూ రుణమాఫీ పొంది సంబు రపడుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి తాము కంటతడి పెట్టుకోవాల్సి వస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కొత్తగూడెం సహకారం సంఘంలో 3,140 మంది రైతులు రుణాలు పొందినట్లు ప్రభుత్వానికి జాబితా పంపగా.. సుజాతనగర్ మండలానికి చెందిన 1,178 మంది రైతులు, లక్ష్మీదేవిపల్లికి చెందిన 757 మంది రైతులు, చుంచుపల్లికి చెందిన 133 మంది రైతులు, కొత్తగూడేనికి 40 మంది రైతు లను మాత్రమే ప్రభుత్వం మొదటి దఫాలో అర్హులుగా గుర్తిం చింది. వీరిలో చాలామంది సహకార సంఘం ద్వారానే కాకుండా వివిధ బ్యాంకుల నుంచి కూడా పంట రుణాలు పొందిన వారు ఉన్నారు.

పహాణీ ఉన్న మేము రైతులం కాదా?

‘పట్టాదారు పాస్‌బుక్కులు ఉన్న రైతులే అసలైన రైతులా? పట్టాబుక్కులు లేకుండా పహాణీలతో రుణాలు తెచ్చుకొని పంటలు సాగుచేస్తున్న మేము అసలు రైతులమే కాదా? ‘రైతులందరికీ రుణమాఫీ’ అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు పట్టాబుక్కు రైతులనే మాఫీ చేస్తున్నదంటే పట్టాబుక్కుల్లేని రైతులను మోసం చేసినట్లు కాదా? రుణమాఫీకి అర్హు లను గుర్తించడంతో నిజమైన రైతులకు పూర్తిగా అన్యాయం జరిగింది. పట్టాబుక్కులున్న రైతులు పంట రుణాలు పొంది వ్యవ సాయం చేయకున్నా వారికి రుణమాఫీ జరిగింది. కానీ పహాణీలో పంట రుణాలు తెచ్చుకొని రెక్కలు ముక్కలు చేసుకొని పంటలు పండించిన మేము రైతులం కాదా? నాకు పట్టాబుక్కు లేదు. పహాణీ ఉంది. దానిమీదనే నేను గ్రామీణ బ్యాంకులో పంట రుణం తెచ్చుకొని వ్యవసాయం చేసుకుంటున్నాను. కానీ ఈ రుణమాఫీ జాబితాలో నా పేరు లేదు. నాకు రుణమాఫీ కాలేదు. నాలాంటి వారు ఇంకా ఎందరో ఉన్నారు.

–చాపలమడుగు రామరాజు, రైతు, అయ్యన్నపాలెం, చంద్రుగొండ

కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు

భద్రాచలం, జూలై 18 : జిల్లాలోని గిరిజన ప్రైమరీ కో ఆపరేటివ్ సొసై టీ(జీసీసీ)ల్లో పనిచేస్తున్న సేల్స్‌మెన్లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లకు జీవో నెంబర్ 80 ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు భద్రా చలం ఐటీడీఏ పీవో బీ.రాహుల్ తెలిపారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో జీసీసీ అధికారులు, సేల్స్‌మెన్ కమిటీ సభ్యుల సమక్షంలో జీసీసీ పరిధిలోని ఐదు సొసైటీల్లోని ఉద్యోగులు, సిబ్బందికి బదిలీల ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ డీఆర్ డిపోల్లో పని చేస్తున్న 35 మందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 25 మందిని బదిలీ చేశామన్నారు. ఇందులో దివ్యాంగులు, ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్న వారికి ముందుగా ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా సిబ్బంది కోరుకున్న చోటకు బదిలీ చేశామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జీసీసీ డీఎం దావీదు, జీసీసీ మేనేజర్లు లక్ష్మాజీ, నర్సింహారావు, అకౌంటెంట్లు, దీపా లాల్, భూషయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధి కృషి చేస్తాం

ఎంపీలు రేణుకాచౌదరి, రామసహాయం రఘురాంరెడ్డి

మామిళ్లగూడెం, జూలై 18: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృ ద్ధికి నిరంతరం కృషి చేస్తామని, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, ఖమ్మం లోక్‌సభ సభ్యుడు రఘురాంరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి జిల్లాలో స్థాపించాల్సిన సంస్థలను ఏర్పాటుచేస్తామని అన్నారు. ఇప్పటికే ఉన్న వాటి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు రుణమాఫీ పథకాన్ని తమ ప్రభుత్వం ఈ రోజు నుంచి అమలు చేస్తోందని, ఈ స్కీం ఎంతో గొప్పదని అన్నారు. ఆగస్టు 15 వరకు రుణమాఫీ ప్రక్రియను ముగిస్తామని అన్నారు. జిల్లాలో పర్యా టక అభివృద్ధిపై దృష్టి పెడతామని తెలిపారు. ఖమ్మం జిల్లాకు యూనివ ర్సిటీ సాధనతోపాటు వెటర్నరీ కాలేజీ, సెంట్రల్ యూనివర్సిటీ అఫ్ టూల్ డిజైన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శాశ్వత భవనాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ఆంధ్రాలో విలీనం చేసిన 5 గ్రామ పంచాయతీలను ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. దీని కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. పాల్వంచలోని స్పాంజ్ ఐరన్ కంపెనీకి నిధులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఇప్పుడు రైతు రుణమాఫీ అమలవు తోందని, మరికొన్ని రోజుల్లోనే గృహజ్యోతి పథకం కూడా అమలవుతుం దని వివరించారు. అశ్వారావుపేటలో మెగా ఫారెస్ట్ పార్కు ఏర్పాటు చేస్తా మని తెలిపారు. ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరమైతే 100కి డయల్ చేయండి

భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 18 : జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర మైతే 100కి డయల్ చేయాలని భద్రాద్రి ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున జిల్లా లోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహి స్తున్నాయని, వరద నీరు రోడ్లపైకి చేరే అవకాశం ఉంటుందని, కాలినడ కన, వాహనాల్లో వెళ్లే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాలతో ప్రమాద కంగా మరుతున్న రహదారుల, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్నవారిని రక్షించడానికి పోలీస్ శాఖ ఇప్ప టికే డీడీఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ప్రమాదా లను నివారించడానికి పోలీస్ శాఖ నిత్యం కృషి చేస్తోందని, ప్రజలందరూ ఇందుకు సహకరించాలని కోరారు.

డీఎస్సీ పరీక్షలు షురూ..

పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 18 : జిల్లాలో ఎంపిక చేసిన ఆరు కేంద్రాల్లో డీఎస్సీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిసారిగా ఆన్ లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తుండగా.. ఉదయం 5 కేంద్రాల్లో, సాయంత్రం 4 కేంద్రాల్లో మాత్రమే పరీక్షలు నిర్వహించారు. ఉదయం సెష న్‌లో 855 మందికి.. 758 మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం సెషన్‌లో 651 మందికి.. 534 మంది పరీక్ష రాసినట్లు డీఈవో సోమశేఖర శర్మ తెలి పారు. పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించే సమయంలో అభ్యర్థులను అధికా రులు, సిబ్బంది నిశితంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న కేంద్రాలను డీఈవో సోమశేఖర శర్మ సందర్శించారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వ హించారు. –నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంగా జరు గుతున్న డీఎస్సీ పరీక్షకు ఉదయం 8.45 గంటల వరకు కేంద్రంలోకి అను మతించాల్సి ఉండగా. రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్ష రాసేందుకు అనుమతివ్వాలని ఎంత బతిమిలాడినా సిబ్బంది నిరాకరించారు.

ఇబ్బందిపడిన దివ్యాంగులు

దివ్యాంగ అభ్యర్థులకు నగరంలోని ఒకే కేంద్రాన్ని కేటాయించారు. అయితే వీరికి పరీక్ష రాసే గదిని గ్రౌండ్ ఫ్లోర్‌లో కేటాయించాల్సి ఉండగా.. మొదటి, రెండో అంతస్తుల్లో ఏర్పాట్లు చేయడంతో అక్కడికి చేరుకునేందుకు నానా పాట్లు పడాల్సి వచ్చింది. దీనిపై డీఈవో సోమశేఖర శర్మకు ఫిర్యాదు చేశారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

భద్రాచలం, జూలై 18 : మావోయిస్టులకు వ్యతిరేకంగా భద్రాచలం పట్టణంలో గురువారం పోస్టర్లు వెలియడంతో కల కలం రేగింది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలకు అమాయక గిరిజనులు బలవుతు న్నారని పోస్టర్లలో పేర్కొన్నారు. బీజాపూర్ జిల్లాలో అమాయక గిరిజనుడి మృతికి మావోయిస్టులే కారణమని ప్రచురించారు. వారి దురహంకార చర్యలపై ప్రజా సంఘాలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయని ఆ పోస్టర్లలో ప్రస్తావించారు.

విద్యాశాఖలో బదిలీల ప్రక్రియ పూర్తి

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 18: ఖమ్మం జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. నాలుగేళ్ల సర్వీస్ పూర్తయిన వారు బదిలీలకు అర్హులు కాగా.. 40 శాతం సిబ్బందిని మాత్రమే బదిలీలకు ఎంపిక చేసి సీనియార్టీ జాబితా రూపొందించారు. కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో సోమశేఖర శర్మ జిల్లాస్థాయిలోని మూడు విభాగాల సిబ్బందికి ప్రాధాన్యతల ఆధారంగా స్థానాలు కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్ కేట గిరీలో 19 మంది, 8 మంది రికార్డు అసిస్టెంట్లు, 15 మంది ఆఫీస్ సబార్డినేట్స్‌కు బదిలీల ప్రక్రియ నిర్వహించారు. కార్య క్రమంలో సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, సెక్షన్ పర్యవేక్షకులు దేవేందర్, ఎన్.శ్రీనివాసరావు, ఉద్యోగ సంఘం నాయకులు జీఎస్.ప్రసాద్, యూసుఫ్ అహ్మద్, బీ.నగేశ్, కే.మాధవరావు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నేత ‘రాయల’కు నివాళి

భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని, మాస్‌లైన్ జాతీయ నేతలు

పిండిప్రోలులో రాయల చంద్రశేఖర్ సంతాప సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

ఖమ్మం కమాన్‌బజార్/తిరుమలాయపాలెం, జూలై, 18 : మల్లెమడుగు రైల్వే స్టేషన్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ కంట్రోల్ కమిటీ చైర్మన్ రాయల చంద్రశే ఖర్(68) భౌతికకాయాన్ని పోస్టుమార్టం అనంతరం గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఆ పార్టీ రాష్ట్ర కార్య దర్శి పోటు రంగారావు పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఆయన వెంట కేజీ రామచంద్రన్, కే.రమ, గోకి నపల్లి వెంకటేశ్వర్లు, గుమ్మడి నర్సయ్య, పి.ప్రసాద్ ఉన్నారు. అలాగే సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ జిల్లా నాయ కులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్ మృతదేహాన్ని ఆయన స్వగ్రా మమైన పిండిప్రోలుకు తరలించారు. ప్రజల సందర్శ నార్థం భౌతికకాయాన్ని పార్టీ కార్యాలయంలో ఉంచారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ సహాయ కార్యదర్శి పోటు రంగారావు, పార్టీ జాతీయ నాయ కులు చంద్ర అరుణ, కే.రమ, ఎన్డీ జాతీయ నాయ కులు సాధినేని వెంకటేశ్వరరావు, సంధ్య, పలు పార్టీ లకు చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు చంద్రశేఖర్ భౌతి కకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. భారీ జన సందోహం మధ్య కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మకొమటి నాగేశ్వ రరావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పలువురు నాయకులు మాట్లాడారు. అజ్ఞాత దళంలో పని చేసిన ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, బందెల వెంకయ్య, తిమ్మిడి హన్మంతరావు, కాంగ్రెస్ నాయకుడు రామసహాయం నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా.. చంద్రశేఖర్‌కు భార్య, విమల, కుమారుడు పావెల్ ఉన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి కొన్నేళ్ల క్రితం మర ణించిన రాయల సుభాచంద్రబోస్ ఈయన సోదరుడే.

నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నాయకులు



గురువారం బ్రిటిష్ హై కమిషన్, ఈ అండ్ వై ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు

డిసెంబర్‌కల్లా మలబార్ ప్లాంట్ రెడీ

- మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ): ప్రముఖ బంగారం, వజ్రాభరణాల తయారీ సంస్థ మలబార్ జ్యుయెల్లరీ తెలంగాణ ప్లాంట్.. ఈ ఏడాది చివరికల్లా ఉత్పత్తిలోకి రానున్నది. రూ.750 కోట్ల పెట్టుబడితో మహేశ్వరంలో ఈ నగల తయారీ కేంద్రాన్ని మలబార్ ఏర్పాటు చేస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో సంస్థ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో మహేశ్వరంలో ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన భూమిని అప్పుడే కేటాయించారు. మొదటి దశలో ఇప్పటికే కంపెనీ రూ.183 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఈ క్రమంలోనే గురువారం మలబార్ వర్గాలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సచివాలయంలో సమావేశమయ్యారు. ప్లాంట్ నిర్మాణం తదితర వివరాలను తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మలబార్ సంస్థ మహేశ్వరంలో తెస్తున్న యూనిట్ దేశంలోనే అతిపెద్దదని చెప్పారు. డిసెంబర్‌కల్లా సిద్ధమవుతుందన్నారు. అలాగే కావాల్సిన మౌలిక సదుపాయాలను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఏఐపై 20 ఏండ్ల రోడ్‌మ్యాప్..

ప్రభుత్వ పాలన, పారిశ్రామిక రంగాల్లో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంపై వచ్చే 20 ఏండ్లకు అవసరమైన ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని మంత్రి శ్రీధర్ బాబు బ్రిటిష్ హై కమిషన్, ఏర్నెస్ట్ అండ్ యంగ్(ఈ అండ్ వై) కంపెనీ ప్రతినిధులకు సూచించారు. తెలంగాణా ప్రభుత్వం 200 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఏఐ సిటీలో బ్రిటిష్ హై కమిషన్, ఈ అండ్ వై సంస్థలు కీలక భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మరోవైపు సెబీ రూపొందించిన సోషల్ స్టాక్ ఎక్స్చేంజ్ విధానం ద్వారా సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులను సేకరించనున్నట్లు శ్రీధర్ బాబు వెల్లడించారు. నిధుల సమీకరణకు ప్రణాళికపై ఆయన గురువారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

ఐటీ ఉద్యోగులకు నిరాశే

- జీతాల పెరుగుదల అంతంతే
- టాప్ కంపెనీల్లో వృద్ధి శాతం సింగిల్ డిజిటే

బెంగళూరు, జూలై 18: సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం (2023-24) నిరాశనే మిగిల్చింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాలు సిబ్బంది జీతాలను రెండంకెల స్థాయి వృద్ధిలో పెంచిన ప్రధాన ఐటీ రంగ సంస్థలు.. గత ఆర్థిక సంవత్సరం మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం చేశాయి మరి. దేశంలోని టాప్-5 ఐటీ కంపెనీల్లో మూడింట్లో వ్యయ నియంత్రణ చర్యలు స్పష్టంగా కనిపిస్తుండటం గమనార్హం. ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయా సంస్థలకు ఖర్చుల కట్టడి తప్పట్లేదు. ఇందులో భాగంగానే ఉద్యోగులకు వార్షిక వేతనాల పెంపులో కోత పెడుతున్నాయి. దీంతో మెజారిటీ ఐటీ ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి ఆఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 5 శాతం నుంచి 9 శాతం మేరకే సాలరీల్లో ఇంక్రిమెంట్లు దక్కాయి.

దిగ్గజ సంస్థల్లో..

దేశీయ ఐటీ రంగ సంస్థల్లో రెండో అతిపెద్ద సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో గత ఆర్థిక సంవత్సరం ఉద్యోగుల జీతాలు సగటున 9 శాతమే పెరిగాయి. ఐటీ రంగ దిగ్గజం టీసీఎస్‌లోనైతే 7-9 శాతమే. విప్రో విషయానికొస్తే.. 2023-24లో 9.4 శాతంగా ఉంటే.. టెక్ మహీంద్రాలో 5.6 శాతమే. కాగా, కరోనా ప్రభావం ఉన్నప్పటికీ 2021-22లో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీలు తమ ఉద్యోగుల జీతాలకు రెండంకెల స్థాయిలో పెంపు

సగటున జీతాల పెంపు %	TCS*	Infosys*	HCL*	Wipro**	TechM*
FY24	7-9	9	NA	9.4	5.6
FY23	6-9	9.9	5.1	13.4	6
FY22	10.5	14.6	6.8	10.4	5.2
FY21	6.4	6	4	10	0.3

శాతాన్నిచ్చాయి. టెక్ మహీంద్రా 5.2 శాతం, హెచ్‌సీఎల్ 6.8 శాతంతోనే సరిపెట్టాయి.

ప్రతికూలతల వల్లే..

భారీ సంఖ్యలో ఉద్యోగులు, పెరుగుతున్న వ్యాపార ఖర్చులు.. భారతీయ ఐటీ రంగాన్ని దెబ్బతీస్తున్నట్టు రిక్రూట్‌మెంట్ కన్సల్టెన్సీ మిషెల్ పేజ్ ప్రతినిధి ప్రన్షు ఉపాధ్యాయ్ అన్నారు. సంస్థాగత ఆదాయం-లాభాలు తగ్గడంతో దానికి తగ్గట్టుగానే పొదుపు మంత్రం జపిస్తున్నాయన్నారు. ఇక ప్రవేశ స్థాయిలో ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల లభ్యత లేకపోవడం కూడా సమస్యగా మారిందని చెప్పారు. కాగా, సంక్లిష్టమైన సాంకేతిక నైపుణ్యాలను కలిగిన ఉద్యోగులకు 12 నుంచి 15 శాతం సగటున సాలరీలు పెరుగుతున్నట్టు రాండ్‌స్టడ్ డిజిటల్ ఇండియా ఎండీ మిలింద్ షా తెలిపారు. ఆయా సంస్థలు డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తుండటంతో ప్రతిభావంతులకు సహజంగానే పెద్దపీట దక్కుతున్నదని తెలియజేశారు. వారి అవసరాలు బాగా ఉండటంతోనే జీతాలు అంతలా పెరుగుతున్నాయని గుర్తుచేస్తున్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ఏఐ, ఎంఎల్, సైబర్‌సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ విభాగాల్లో నిపుణులకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.

మున్ముందూ తిప్పలే

దేశ, విదేశాల్లో నెలకొన్న ఆర్థిక మంద గమనం ఛాయలు.. భారతీయ ఐటీ కంపెనీలకు మున్ముందు మరిన్ని ఇబ్బందులను సృష్టించగలవన్న అభిప్రాయాలు ఇప్పుడు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లో ఆర్థిక సంక్షోభపు పరిస్థితులు.. దేశీయ ఐటీ కంపెనీల ఆదాయానికి ఇప్పటికే గండి కొడుతున్నాయని వారు గుర్తుచేస్తున్నారు. అందుకే భారీగా ఉద్యోగ కోతలు, అంతంతమాత్రంగా జీతాల పెంపులని ఐటీ రంగ నిపుణులు ప్రస్తుత సరళిని విశ్లేషిస్తున్నారు. అగ్ర దేశాల రక్షణాత్మక ధోరణులు, వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు కూడా ఆర్థిక వ్యవస్థల్ని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులు మారకపోతే ఐటీయేగాక అన్ని రంగాల మనుగడకు ముప్పేనని హెచ్చరిస్తుండటం గమనార్హం.

వాణిజ్య

రూపాయే..

ముంబై, జూలై 18: దేశీయ కరెన్సీ రికార్డు స్థాయికి పతనమైంది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్-రుపీ ఎక్స్చేంజ్ రేటు 5 పైసలు కరిగిపోయి 83.63 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడంతో డాలర్‌కు అనూహ్యంగా మద్దతు లభించింది. దీంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. 83.57 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇంట్రాడేలో 83.55 గరిష్ఠ స్థాయిని తాకింది. ఒక దశలో 83.66 చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకిన విలువ చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే ఐదు పైసలు తరిగిపోయి 83.57 వద్ద స్థిరపడింది.

అరబిందో 750 కోట్ల బైబ్యాక్!

హైదరాబాద్, జూలై 18: ప్రముఖ ఫార్మా సంస్థ అరబిందో ఫార్మారూ.750 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేయబోతున్నది. ఇందుకుగాను కంపెనీ బోర్డు సమావేశమై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షేరుకు రూ.1,460 చొప్పున 51,36,986 షేర్లను బైబ్యాక్ చేయనుండటంతో 0.88 శాతం వాటా పెరగనున్నది. ప్రస్తుతం సంస్థలో ప్రమోటర్లకు 51.8 శాతం వాటా ఉండగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు 16.73 శాతం, మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లకు 19.17 శాతం వాటా ఉన్నది.

81 వేల పైకి సెన్సెక్స్

మరో మైలురాయిని అధిగమించిన సూచీ

ముంబై, జూలై 18: దేశీయ స్టాక్ మార్కెట్లు మరో మైలురాయిని అధిగమించాయి. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్న సూచీలు గురువారం మరో ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తొలిసారిగా 81 వేల మైలురాయిని అధిగమించింది. దేశీయ